# మకరరాశిఫలితములు



**ఉత్తరాషాఢ:2,3,4 పాదములు**
**శ్రవణం:1,2,3,4పా॥ధనిష్ఠ:1,2పా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 11 | వ్యయం | - | 5 |
| రాజపూజ్యం | - | 2 | అవమానం | - | 6 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 9ట సువర్ణమూర్తి. తదుపరి 10ట రజిత మూర్తి. శని వత్సరమంతయు 12ట లోహమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 8ట, కేతువు 2ట రజితమూర్తులు తదుపరి రాహువు 7ట, కేతువు 1ట సువర్ణమూర్తులు.

ఈ రాశివారికి పుత్రకారకుడైన సంపత్కారకుడైన గురువు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు భాగ్యంలోను తదుపరి రాజ్యంలోను సంచరించును. శని సంవత్సరాది నుండి జూన్ 19 వరకు వ్యయములో, జూన్ 20 నుండి వక్రముచే అక్టోబరు 25 వరకు లాభంలోను తదుపరి సంవత్సరాంతము వరకు వ్యయంలో సంచరించును. రాహువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు అష్టమంలో తదుపరి వత్సరమంతయు సప్తమరాశిలోను సంచరించును. కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు ధన స్థానములో తదుపరి వత్సరమంతయు జన్మరాశిలో సంచరించును. పరిశీలించగా ఈ రాశివారికి గురుడొక్కడే యోగించును. శని బలము జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు కలదు. రాహువు, కేతువుల బలము లేదు. గురుని భాగ్యస్థాన సంచారం ధనలాభం, దైవభక్తి, రాజ్యస్థాన సంచారకాలం యత్న కార్యసిద్ధి సంతోషము, సన్మానములను పొందుట. ఏలినాటి శని వ్యయ సంచారము మనో వ్యాకులము. రాహువు సప్తమ సంచారము, భయము. కేతువు ధన స్థాన సంచారం కుటుంబ కలహము, ధన నష్టం, జన్మరాశి సంచారం భయం. ఈ రాశి విద్యార్థులు గురుబలముచే ఉన్నత శ్రేణులను సాధింతురు. ఉపాధ్యాయులకు సన్మానములు. వైద్యులకు, రాజకీయనాయకులు, న్యాయవాదులకు సన్మానములు. వ్యాపారులకు లాభములు. యంత్ర, సినీ, కళారంగముల వారు, చేతివృత్తులవారు తమతమ రంగములలో పేరు ప్రఖ్యాతులనార్జింతురు. వ్యవసాయదారులకు రెండు పంటలు కలసి వచ్చును. ఫైనాన్స్, వడ్డీ, బ్యాంక్ రంగములవారికి కొంత నష్టములు. ధననష్టం, ఆరోగ్యభంగం, వాగ్వివాదములు, న్యాయస్థానమందు అపజయము, ఉద్యోగులకు స్థానచలనములు, అధికారుల ఆగ్రహములకు గురియగుట జరుగును.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'8'**. 3,5,6,7,8 తేదీలు, సంఖ్యలు సోమ, మంగళ, శుక్ర వారములు కలసిన యోగించును. శని దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకములు జరుపుట. తిలదాన మియ్యవలయును. శివస్తోత్ర పారాయణలు, ఆంజనేయ స్తోత్ర పారాయణ సుందరకాండ పారాయణ - శనివార నియమములు, పాటించుట వలన మేలు జరుగును. రాహు, కేతు దోష నివారణకు సుబ్రహ్మణ్య ఆరాధన, స్తోత్ర పారాయణ, దుర్గాస్తోత్ర పారాయణ చండీ సప్తసతీ పారాయణాలు జరుపుట మంగళ, శుక్రవార నియమములు పాటించుట మేలు.

teluguCalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.